




శుక్రవారం 13-3-2026 | పేజీలు : 8


# వాగులు కబ్జా చేసి వేంచర్లు ఏర్పాటు





- అక్రమాలను కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు-ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



కొండాపూర్ ప్రజా జ్యోతిః
మండల పరిధిలోని మనసాన్పల్లి, మునిదేవుని పల్లి, మాందాపూర్, గంగారం, అనంతసాగర్,మల్కాపూర్ వందల వేల ఎకరాల్లో8సంవత్సరాలుగా వెంచర్ పనులు కొనసాగుతున్నాయి. ఏర్పాటు చేస్తున్న వెంచర్లలో పెద్ద పెద్ద వాగులు,కాలువలు ఉన్నాయి. వెంచర్ నిర్వాహకులు కాలువలు, కుంటలు కబ్జా చేసి వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం ఎందుకుః కొండాపూర్ మండల పరిధిలోని దాదాపు 7,8 గ్రామాల్లో వెంచర్లు ఏర్పాటు చేస్తున్నప్పటికీ వెంచర్లలో వాగులు,కుంటలు, కాలువలను పరిశీలించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది.
కొండాపూర్, సంగారెడ్డి ఇరిగేషన్ అధికారులు మాత్రం మొక్కుబడిగా వెంచర్లోకి ఎప్పుడో ఒకసారి వచ్చి వెంచర్ యజమానులకు

3 లో..



4

## తూప్రాన్ డైలీ మార్కెట్‌లో పరిశుభ్రతపై కఠిన చర్యలు

**కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో శానిటేషన్ డ్రైవ్**



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 12ః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు.మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు డైలీ మార్కెట్‌లో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. మార్కెట్ పరిసరాల్లో శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ చెత్తాచెదారం తొలగింపు, పరిశుభ్రత చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా వ్యాపారస్థులకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీసూచనలు పాటించాలని అధికారులు సూచించారు.

## కష్టజీవుల శ్రమను జలగల పిలుస్తున్న మద్యం దుకాణాలు

**ఏ గ్రామంలో చూసిన పుట్టగొడుగులవెలుస్తున్న బెల్ట్ దుకాణాలు**

- ఎక్సైజ్ అధికారులకు తెలిసిన పట్టించుకోరు
- వేసవి కాలంలో దహించకపోతున్న కష్టజీవుల శ్రమ. కాదు దోపిడి మారువేషంలో దోచుకుంటున్న ఎవరు
- మామూలు మత్తులో అధికారులు



**కల్హేర్ 12 మార్చి (ప్రజాజ్యోతి):** నారాయణఖేడ్ నియోజకవర్గంలో. కల్హే ర్. సిర్గాపూర్. నిజాంపేట్. తదితర మండలాలలో చిన్నచిన్న గ్రామాలలో మూడు లేక ఐదు బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతుందని ప్రతి గ్రామంలో వెళ్లి అడిగిన కచ్చితంగా మద్యం దొరుకుతుందని మద్యం ప్రియులకు ఇది ఒక మంచి అవకాశం ఉంది కష్టపడి కష్టాన్ని నమ్ముకున్న భార్య బిడ్డలకు పగలంతా కష్టం రాత్రి బెల్ట్ షాపుల దగ్గరికి వెళ్లి మద్యం కొనుగోలు చేసి మత్తులో అవుతున్నారని సంపాదన మొత్తం నీటి అవుతుందని భార్య బిడ్డలు ఎంత మొత్తుకున్నా మద్యం పిడుగులు ఆగడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు..

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందించిన సర్పంచ్ కోడి గంగారాం



**కల్హే ర్ 12 మార్చ్ (ప్రజా జ్యోతి ):**
సంగారెడ్డి జిల్లాలోని మండల కల్హే ర్ లోని కేంద్రమైన ఉన్నత పాఠశాలలో మండల సర్పంచ్ కోడి గంగారాం పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సంబంధించిన ప్యాడ్. తదితర పరీక్షకు అవసరం ఉన్న మెటీరియల్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ అద్వారంలో అందించడం జరిగింది ఉపసర్పంచ్ పెరుమళ్ళ మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ ఉప సర్పంచ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి భయము లేకుండా గట్టి నమ్మకంతో పరీక్షలను రాయాలని ఏదో ఊహించుకొని పరీక్షలు రాయడం వలన మేదస్సులో మార్పు వస్తుందని కావున ప్రతి ఒక్కరూ నమ్మకాన్ని పెట్టుకొని ఎటువంటి ఆలోచనలు లేకుండా పరీక్షలు రాసి మంచి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కాగలరని తెలిపారు. ఉప సర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా హితబోధ చేస్తూ గట్టి నమ్మకం కృషి పట్టుదల జ్ఞాపక శక్తిని పెంపొందించుకొని ఎలాంటి ఆలోచన లేకుండా పరీక్షలు రాయాలని ఒత్తిడిని జయించి పరీక్ష రాయడమే మన కర్తవ్యం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. నవ యువకులైన కాంగ్రెస్ నాయకులు కొచ్చరి నారాయణ మాదాసు రాజేశ్వర్గౌడ్. అలిగే సత్యనారాయణ. మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 14 నుంచి 'పది' పరీక్షలు ప్రారంభం

**-పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ -ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 12:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లను ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య పంపిణీ చేశారు. శనివారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేస్తూ, పరీక్షల పట్ల భయం లేదా ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మనసుతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. కష్టపడి చదివిన విద్యార్థులు నమ్మకంతో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, నర్సింహా రెడ్డి, అమూల్య, జయసుధ, నవనీత, సునీత, పద్మజ, శైలజ, విజయ్, రాము, వెంకట్ రెడ్డి, ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు



# సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ దోహదం

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 12:**
ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మెదక్ జనరల్ ఆసుపత్రి లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి , ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ బాలికలందరికీ ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించా రు. బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించా లని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్ , సూపరిండెంట్ డా! సునీతా దేవి, డి సి హెచ్ ఎస్ డా! శివదయాల్,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**రాయికోడ్ మార్చి 12 (ప్రజా జ్యోతి ):**
మండల పరిధిలోని సింగీతం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారి పి.జి.ఎస్ పాండ్యన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. గురువారం రాయికోడ్, సింగీతం, ఇటికేపల్లి గ్రామాలలో మొత్తం 186 ఆవులు మరియు బర్రెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్ని శ్రీకాంత్, అబ్దుల్లా హలీం, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుమందు పిచికారి చేసేటప్పుడు జాగ్రత్త వహించాలి

**ఏ. డి.ఏ. నూతన్ కుమార్.**

**కల్హే ర్. 12.మార్చి. (ప్రజా జ్యోతి ):** సంగారెడ్డి జిల్లాలోని



నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హే ర్. సిర్గాపూర్ నారాయణఖేడ్ నిజాంపేట్. మనూర్. నాగల్గిద్దా. మండలాల గ్రామాల రైతు సోదరులకు ముఖ్య గమనిక. నారాయణఖేడ్ వ్యవసాయ సంచాలకులు ఏడి ఏ నూతన్ కుమార్ మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు పురుగుమందులు పిచికారీ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని . గాలి వీచే దిశలోనే మందు చల్లాలని, మాస్కులు, బ్లౌజులు, కళ్లద్దాలు తప్పనిసరిగా ధరించాలన్నారు. పిచికారీ సమయంలో ఆహారం తీసుకోవడం, ధూమపానం చేయరాదని హెచ్చరించారు. పని ముగిశాక స్నానం చేసి, దుస్తులను విడిగా ఉతకాలని, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆయన రైతులకు తెలిపారు. వ్యవసాయ అధికారులు చూపెట్టినటువంటి సూచనలు సలహాలను తప్పకుండా పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఈ వేసవిలో పిచికారి చేసే మందులు అధిక హానికరం చేస్తాయని ఏదైనా జరగడానికి జరిగితే వెంటనే ప్రథమ చికిత్స కొరకు స్థానిక ప్రభుత్వాసుపత్రిలకు సంప్రదించి వారు రైతులు వాడినటువంటి పురుగు మందు లేక వివరాలను చీటీని స్థానిక డాక్టర్లకు తెలిపిన వైద్యం చేయడంలో సహకరించినట్లు అవుతుందని పెను వెంటనే మీరు కూడా మందును ఇవ్వడానికి ఆస్కారం ఉంటుంది కావున రైతులు గమనించగలరు కచ్చితంగా పాటించండి ఆరోగ్యాన్ని తమ కుటుంబాన్ని కాపాడుకోండి.

# సేవే లక్ష్యంగా సాగాలి

**- మున్సిపల్ చైర్మన్ లక్ష్మిరాజు యాదవ్**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా




కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజు యాదవ్ పిలుపునిచ్చారు. నర్సాపూర్ సమీపంలోని హన్మంతాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.. విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకుని, గ్రామీణ సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ సమీరా నజ్నీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారం రోజుల పాటు గ్రామంలో పారిశుధ్యం, మొక్కలు నాటడం, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆదెప్ప, రమేష్, రవి, హేమంత్, కౌన్సిలర్ నర్సమ్మ, సాకేత్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కబడ్డీ ఫైనల్‌లో డిఏఆర్ మెదక్ విజయం



**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 12 :**
కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌లో మెదక్ డివిజన్ మరియు డిఏఆర్ మెదక్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలో ఇరు జట్లు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మ్యాచ్ ప్రారంభం నుంచే పాయింట్ల కోసం ఇరు జట్లు తీవ్రంగా పోటీపడ్డాయి. అయితే కీలక సమయంలో మెరుగైన ఆటతీరు ప్రదర్శించిన డిఏఆర్ మెదక్ జట్టు ఆధిక్యం సాధించి విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను అధికారులు, పోలీసు సిబ్బంది ఆసక్తిగా వీక్షించి ఆటగాళ్లను అభినందించారు.

# సమాజ మార్పు కోసం విద్య కీలకం

**- విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేత**

**- ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలి జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్**



**జహీరాబాద్, మార్చ్ 12(ప్రజా జ్యోతి న్యూస్):**
జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం జహీరాబాద్ శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. సమాజంలో మంచి మార్పు రావాలంటే విద్య కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతూ తన లక్ష్యాన్ని సాధించాలన్నారు. తమ జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపు కోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి తమ పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, రమాదేవి, రేణుక, పూజా, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి

**అల్లాదుర్గం మార్చి 12 (ప్రజాజ్యోతి):**అల్లాదుర్గం.. చింతకాయలు కోయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు క్రింద జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన అల్లాదుర్గంలో చోటుచేసుకుంది.



పోలీసుల, కుటుంబీకుల కథనం ప్రకారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని ఇస్లాంపుర గ్రామానికి చెందిన దాసరి రాజనాల హరికృష్ణ ( 27) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అల్లాదుర్గం గ్రామానికి చెందిన అనిల్ రెడ్డి మామిడి తోటలో చింత చెట్టు కాయలు కౌలుకు తీసుకొని తెంపడానికి తన భార్య శ్రావణి తో వచ్చినట్లు కుటుంబీకులు తెలిపారు. మామిడి తోటలో చింతకాయలు తెంపడానికి చెట్టు ఎక్కగా కాయలు రాలుస్తున్న క్రమంలో అకస్మాత్తుగా పట్టు తప్పి కాలుజారి క్రింద పడ్డాడు. దీంతో మృతుని తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం పెద్ద శంకరంపేట లోనీ సంగమేశ్వర ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అనంతరం మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ వివరించారు.

# ఫోటో ఎగ్జిబిషన్ ను వీక్షించిన జిల్లా కలెక్టర్

**అధికారులు**



**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 12 :**
అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్ ను వీక్షించిన జిల్లా కలెక్టర్, ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డి .వి శ్రీనివాసరావు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ కే రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబు, డిపిఆర్ఓ సిబ్బందితో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ , జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ రామచంద్ర రాజు,ఏపీఆర్ఓ బాబు, ఫోటోగ్రాఫర్ ప్రదీప్ ను, సమాచార శాఖ సిబ్బంది నీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, నోడల్ అధికారి శ్రీనివాస్ , సంబంధించిన ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వాగులు కబ్జా చేసి వెంచర్లు ఏర్పాటు

**- అక్రమాలను కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు-ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**





**కొండాపూర్ ప్రజా జ్యోతి:**
మండల పరిధిలోని మనసాన్పల్లి, మునిదేవుని పల్లి, మాందాపూర్, గంగారం, అనంతసాగర్,మల్కాపూర్ వందల వేల ఎకరాల్లో8సంవత్సరాలుగా వెంచర్ పనులు కొనసాగుతున్నాయి. ఏర్పాటు చేస్తున్న వెంచర్లలో పెద్ద పెద్ద వాగులు,కాలువలు ఉన్నాయి. వెంచర్ నిర్వాహకులు కాలువలు, కుంటలు కబ్జా చేసి వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. **ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం ఎందుకు:** కొండాపూర్ మండల పరిధిలోని దాదాపు 7,8 గ్రామాల్లో వెంచర్లు ఏర్పాటు చేస్తున్నప్పటికీ వెంచర్లలో వాగులు,కుంటలు, కాలువలను పరిశీలించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కొండాపూర్, సంగారెడ్డి ఇరిగేషన్ అధికారులు మాత్రం మొక్కుబడిగా వెంచర్లోకి ఎప్పుడో ఒకసారి వచ్చి వెంచర్ యజమానులకు కలిసి వెళ్ళిపోతారు. అక్రమాలు కళ్లకు కట్టినట్టు కనిపించిన చూపించిన దానిపై ఏమాత్రం చర్యలు తీసుకోకుండా వెంచర్లలో నుండి వెళ్ళిపోతారు. **వెంచర్ యజమానులతో ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కైయ్యరా:** వెంచర్ యజమానులు ఇరిగేషన్ అధికారులకు ఏమైనా ఆఫర్లు ఇస్తున్నారా వెంచర్ యజమానులతో లావాదేవీలకు ఒప్పుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా కళ్ళ ముందు అక్రమాలు జరుగుతున్న ఇరిగేషన్ అధికారులు ఏమాత్రం వెంచర్ లోకి వెళ్లి వాగులు, కాలువలు, కుంటలను కాపాడలేక పోతున్నారు. ఇకనైనా ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వీడి ఎక్కడెక్కడ అయితే వెంచర్లలో కాలువలు, కుంటలు,వాగులు కబ్జాకు గురైన వెంచర్లను పరిశీలించి వాటిని కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్**





# కష్టజీవుల శ్రమను జలగల పిలుస్తున్న మద్యం దుకాణాలు
# ఏ గ్రామంలో చూసిన పుట్టగొడుగులవెలుస్తున్న బెల్ట్ దుకాణాలు

**- ఎక్సైజ్ అధికారులకు తెలిసిన పట్టించుకోరు.**

**వేసవి కాలంలో దహించకపోతున్న కష్టజీవుల శ్రమ. కాదు దోపిడి మారువేషంలో దోచుకుంటున్న ఎవరు**

**-మామూలు మత్తులో అధికారులు**



**కల్హేర్ 12 మార్చి (ప్రజాజ్యోతి)ః**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో. కల్హే ర్. సిర్గాపూర్. నిజాంపేట్. తదితర మండలాలలో చిన్నచిన్న గ్రామాలలో మూడు లేక ఐదు బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతుందని ప్రతి గ్రామంలో వెల్లి అడిగిన కచ్చితంగా మద్యం దొరుకుతుందని మద్యం ప్రియులకు ఇది ఒక మంచి అవకాశం ఉంది కష్టపడి కష్టాన్ని నమ్ముకున్న భార్య బిడ్డలకు పగలంతా కష్టం రాత్రి బెల్ట్ షాపుల దగ్గరికి వెల్లి మద్యం కొనుగోలు చేసి మత్తులో అవుతున్నారని సంపాదన మొత్తం నీటి అవుతుందని భార్య బిడ్డలు ఎంత మొత్తుకున్నా మద్యం పిడుగులు ఆగడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఇట్టి దానిపై తగ్గ నిగలేదని మదన పడుతున్నారు.మద్యం ఏరులై పారుతున్న అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లిలో బిల్ట్ పాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి రండుకుంటున్నారు. సావాస గృహాలు, దీర్ఘవిన్న కిరాణా షాపులలోకావాల్సినంత మద్యం దొరుకుతుంది. వైన్ షాపులు,. బార్లలో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుందిగా చెట్టు షాపులలో 24 గంటలు మద్యం అందుబాబులో ఉంటుంది ఎప్పుడంటే అప్పుకు బ్రాండ్ అంటే వైన్ షాపుల మాదిరిగా ఇళ్లలోనే లభ్యమవుతుంది. కిలోమీటర్ల దూరంలోని వైన్ షాపులకు పా అవసరం లేకుండా 10 నుంచి 20 రూపాయలు ఎక్కువ తాందాలలోనే మద్యం దొరుకుతుంది. మద్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు అధిక లాభాలు ఉండడం, మద్యం విక్రయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతి వ్యవహారిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు తమ టార్గెట్లు వేరుకునేందుకు నిర్వాహకులు: జెట్టి పావులను ఏర్పాటు చేయిస్తూ అక్రమంగా మద్య అమ్మకాలు సాగిందేలా ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపుల నుండి ఎంఆర్పి ధరలకే కొనుగోలు చేస్తున్న వెల్ల షాపులల నిర్వాహకులు క్వార్టర్ పై 20 రూపాయలు అదరంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు.బెల్ట్ షాపుల్లో సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్న పట్టించుకునే వారు లేరు ఆహార పదార్థాలు డ్డాలు తయారు. చల్లగా చీల్ గా ముందు బాబులకు అందజేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదరిగా లిస్ట్ పాప్ లో నాసిరకం పదార్థాలను వండి అందజేస్తున్నారు.తెగేది చెబుతున్నారు బేడ్ మండలంలో ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి వారి ఎంత వస్తుంది అది ఖేడ్ ఎస్సై సహరుద్దీన్ కు వివరణ అడుగగా తమవరకు ఎటువంటి ఫిర్యాదులు గాని. గెలుస్తున్న బెల్ట్ షాపులపై చర్యల గురించి తెలియదన్నారు. జిల్లా కార్యాలయానికి వెళ్ళినప్పుడు తెలుసుకొని చెబుతాను అని సంబంధిత శాఖపై కనీ అవగాహన లేకుండా సమాధానం ఇస్తున్నారు. ఖేడ్. పట్టణంలో కాయిపల్లి, కంగ్టై, దైపాస్, నిజాంపేట్ రోడ్లులో గట చిన్న చిన్న మకాణాలు, హోటళ్ళలో మర్చలు అమ్మడమే కాకుండా వికెన్, మటన్ మరియు అప్పులో లారీని తయారు చేసి వట్టాగా సిట్టింగ్ కొనసాగిస్తున్నారు. ఈ విషయం ఐ.ఏ మరియు సిబ్బంది అందరికి తెలిసిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ఇవన్నీ చూస్తుంటే కట్టి దుకాణాల నుండి ఎ ర్సైజ్ అధికారులు మరియు సిబ్బందికి ప్రతీనెల మామూలు అందుతున్నట్లు సమాచారం కానీ ప్రభుత్వము గానీ ఉన్నతాధికారులు గాని రాజకీయ నాయకులు గాని ప్రజల ఆరోగ్యం పై అవగాహన ఉన్నట్ల లేనట్లా అనే అనుమానం వ్యక్తం చేస్తున్న పట్టించుకునే నాథుడు లేరు ఎవరు ఏమైనా మాకు రెవెన్యూ తో అవసరం అన్నట్టు ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు కావున ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులపై చర్య తీసుకోగలరని ప్రజలు మనసు పూర్తిగా కోరుచున్నారు.



# డ్రగ్స్ తో ప్రాణాలకు ముప్పు

**డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం యువతను కాపాడుకుందాం**

**ఎస్పై శంకర్**




**అల్లాదుర్గం మార్చి 12 (ప్రజాజ్యోతి)ః**
అల్లాదుర్గం.. డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఎన్నో అనర్థాలు, ప్రాణాలకు ముప్పు ఉంటుందని ఎస్సై శంకర్ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన లో భాగంగా మండల పరిధిలోని సీతానగర్ గ్రామంలో గురువారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ యువత డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని పేర్కొన్నారు. యువత మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు కలిగి ఉండి పోషకాహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారని, తెలిపారు.. ఆరోగ్యం ఉంటే మానసికంగా ,భౌతికంగా దృఢంగా ఉండవచ్చు అన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ మహమ్మారిని పారద్రోళితే వారి జీవితాలు బాగుపడతాయని తెలిపారు. డ్రగ్స్ కు యువత బానిసలు కారాదని మంచి నడవడితో నడుచుకున్నప్పుడే వారి జీవితాలు ,కుటుంబాలు బాగుంటాయని, మంచి నడవడికతో నడుచుకున్నట్లయితే మంచి జీవితాన్ని గడపవచ్చు అని పేర్కొన్నారు.. గ్రామాల్లో యువత డ్రగ్స్ కు బానిస కారాదని, యువత విద్య పట్ల దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, బేతయ్య, కార్యదర్శి అనిత, తదితరులు ఉన్నారు.

# టెన్త్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ల పంపిణీ




**రాయికోడ్ మార్చి 12 (ప్రజా జ్యోతి)ః**
మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి (రాజ) విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధమవ్వడానికి అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వీరా రాయికోడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ (రాఖీ ఎవీ) ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు తమ వార్షిక పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా రాయడానికి ఎగ్జామ్ ప్యాడ్లు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు సాధించి తమ పాఠశాలలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రాయికోడ్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల టెన్త్ విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్లు అందజేయడం వల్ల విద్యార్థుల్లో ఉత్సాహం పెరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల విద్యా ప్రగతికి బి. శ్రీనివాస్ గారి సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసించారు.

# ఆధునిక సాగుతోనే అధిక లాభాలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 12ః**
రైతులు సంప్రదాయ సాగు పద్ధతులకు బదులుగా ఆధునిక సాంకేతికతను అనుసరించినప్పుడే వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారిణి స్వప్న తెలిపారు. గురువారం తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతు-- శాస్త్రవేత్తల పరస్పర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త ప్రతాప్ మాట్లాడుతూ సాగు ఖర్చులను తగ్గించడంలో నానో యూరియా కీలకమని చెప్పారు. దీని వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు, వినియోగ విధానాలను రైతులకు వివరించారు. మరో శాస్త్రవేత్త శ్రీనివాస్ కూరగాయల పంటల్లో యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులు కేవీకే ప్రాంగణంలోని ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించి పంటలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల ఏఈఓలు, తదితరులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# క్రీడల్లో మెరిసిన పోలీసు సిబ్బంది

**-పోలీసు సిబ్బంది ప్రతిభకు వేదికైన క్రీడలు**

**-మెదక్‌లో ఘనంగా ముగిసిన పోలీసు స్పోర్ట్స్ మీట్**

**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



**మెదక్ (ప్రజాజ్యోతి ):** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా పోలీసు క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా ముగిశాయని జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు విభాగాలకు చెందిన సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. క్రీడల ద్వారా సిబ్బందిలో ఐక్యత, స్నేహభావం పెంపొందించడమే కాకుండా విధుల్లో ఉండే ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వేస్లీ కళాశాల మైదానంలో డిఏఆర్ మెదక్ మరియు డీపీవో మెదక్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా జరిగిందని, ఈ మ్యాచ్‌లో డిఏఆర్ మెదక్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచింది. అలాగే కబడ్డీ పోటీలో డిఏఆర్ మెదక్ జట్టు మెదక్ డివిజన్‌పై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. వాలీబాల్ పోటీలో కూడా డిఏఆర్ మెదక్ జట్టు తూప్రాన్ డివిజన్‌పై గెలిచి విజేతగా నిలిచింది.బ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్ విభాగంలో సత్యనారాయణ విజేతగా నిలవగా, సుధాకర్ రన్నర్‌గా నిలిచారు. డబుల్స్ విభాగంలో యాదగిరి, దీనకర్ జోడీ విజేతలుగా నిలవగా, ఆంజనేయులు, రమేష్ జోడీ రన్నర్స్‌గా నిలిచారు. అధికారుల విభాగంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ మరియు మెదక్ సీఐ మహేష్ జోడీ విజేతలుగా నిలిచారు. అధికారుల సింగిల్స్ విభాగంలో మెదక్ సీఐ మహేష్ విజేతగా నిలవగా, ఆర్ఎస్ఐ సుభాష్ రన్నర్‌గా నిలిచారు.మహిళల విభాగంలో నిర్వహించిన పోటీల్లో తేజస్విని, దేవిభాయి విజేతలుగా నిలవగా, సరిత, కవిత రన్నర్స్‌గా నిలిచారు. మహిళల సింగిల్స్ విభాగంలో మౌనిక విజేతగా నిలవగా, పూజ రన్నర్‌గా నిలిచింది. అథ్లెటిక్స్ పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ట్రోఫీలు, మెడల్స్ అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది విధుల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. రోజువారీ విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీ పడటం అభినందనీయమని అన్నారు. మెదక్ జిల్లా నుండి పలువురు సిబ్బంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది సిబ్బంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా పేరును మరింత ఉన్నతంగా నిలపాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, శుభష్ చంద్ర బోస్, రంగనాథ్, సీఐలు జార్జ్, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కడుపునిండా భోజనం చేసిన తర్వాత ఈ సమయంలో పండ్లు తింటే రోగాలకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించినట్లే



**కల్హే ర్.12.మార్చి. ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో అమితంగా ప్రేమించే పండ్లను తినే వారికి కొన్ని రకములైన ఆరోగ్య సూచనలు అలాగే హెచ్చరికలు కూడా ఎలాగో పనులు మంచి చేస్తాయని ఏడ పడు తినడం మంచిది వాటిని పరిశుభ్రమైన నీటిలో నానబెట్టి శుభ్రపరచిన తర్వాత తినడం అలవాటు చేసుకోవాలి వేసవికాలం కావున పండు వేడికి చాలా వేడికి లోపల ఉన్న పోషకాలను ఉన్న చల్లటి గుణాలను కోల్పోతాయి కావున తొందరపడి పళ్ళను తినడం అంత మంచిది కాదని నిపుణులు తెలుపుచున్నారు.:పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అందరికీ తెలుసు. అందుకే రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను తొలగించుకోవచ్చు.: పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇవి ఆరోగ్యాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. ఆసక్తికరంగా, పండ్లు కూడా మనల్ని ఎన్నో వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతాయి. అయితే



పండ్లు ఏ సమయంలో తింటారు అనే దానిపై ఆరోగ్యానికి వాటి ప్రయోజనాలు అందే విధానం ఆధారపడి ఉంటుంది.ముఖ్యంగా పండ్లు తినే ముందు తగిన శ్రద్ధ చూపకపోతే లేనిపోని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. తరచుగా పండ్లు తినేటప్పుడు అందరూ చేసే పెద్ద తప్పు.. కడుపు నిండా భోజనం చేసిన తర్వాత పండ్లు తింనడం. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.పండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. మీరు తినే ఆహారం జీర్ణం కావడానికి ఫైబర్ సహాయపడుతుంది. భారీ ఆహారాలలో ప్రోటీన్, కొవ్వు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందువల్ల భోజనానికి ముందు ఎప్పుడూ పండ్లు తినకూడదు.మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే భోజనం తర్వాత పండ్లు తినడం మానుకోవాలి. ఉదయం అల్పాహారంగా లేదా మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో ఆకలిగా ఉన్నప్పుడు పండ్ల ముక్కలు తింటే సరిపోతుంది.. కావున తరచుగా పళ్ళను నీళ్లలో నానబెట్టి తినడం మంచిది ఎలాగో మంచి చేస్తాయని అమితంగా తింటే ఆరోగ్యం పాడవుతుంది. కొన్ని పండులను కోసిన వెంటనే తినవలెను కొన్నిటికి కొద్దిసేపు వేసి ఉండి తినవలసి వస్తుంది కొన్ని ఒక బెట్టి తినాల్సి వస్తుంది వాటి యొక్క నాణ్యత పరిశుభ్రత సేంద్రియ ఎరువుల వాడకం వలన కడిగి అవసరాన్ని బట్టి వాటిని ప్రారంభించాలి . కావున సరియైన జాగ్రత్తలు ఆరోగ్యానికి తొలిమెట్లు అవుతాయి.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చీకుర్తి పాఠశాలకు సామాగ్రి అందజేత

**న్యాల్కల్ మార్చి 12 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల సామాగ్రిని అందజేశారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాఠశాలకు అవసరమైన విద్యాసామాగ్రిని అందజేశారు. పాఠశాల అభివృద్ధికి రోటరీ క్లబ్ చేస్తున్న సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.అలాగే పాఠశాలకు సామాగ్రి అందజేసిన రోటరీ క్లబ్ సభ్యులకు, సహకరించిన గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, అడవి రెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు,




గ్రామస్తులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దంతాన్‌పల్లి గ్రామంలో నూతన సింగిల్ ఫేజ్ కరెంట్ ఏర్పాటు



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 12:** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం నూతనంగా సింగిల్ ఫేజ్ విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు ఎదురవుతుండటంతో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ సింగిల్ ఫేజ్ కరెంట్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడి సింగిల్ ఫేజ్ కరెంట్ ఏర్పాటు చేయించడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామస్తులు కూడా ఈ సింగిల్ ఫేజ్ కరెంట్ ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ కి మరియు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఏర్పాటు వల్ల ఆ ప్రాంత ప్రజలకు విద్యుత్ సరఫరా మరింత సౌకర్యంగా అందుతుందని తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన దంతాన్‌పల్లి సర్పంచ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 12::** మెదక్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం దంతాన్‌పల్లి గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ తో సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు చర్చించారు. దంతాన్‌పల్లి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి,తాగునీటి సమస్యలు,రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల,గ్రామంలోని ఇతర అవసరాల గురించి కలెక్టర్ కి వివరించారు. గ్రామ ప్రజలకు అవసరమైన సదుపాయాలు త్వరగా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ విజ్ఞప్తిని శ్రద్ధగా విన్న జిల్లా



కలెక్టర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు,గ్రామస్థులు కూడా పాల్గొన్నారు.

# వెంచర్లకు అనుమతులు ఉన్న పంచాయతీకి డబ్బులు ఇవ్వాలని డిమాండ్

**– వెంచర్లపై నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధి పేరుతో డబ్బులు డిమాండ్**

**- వెంచర్ ఏర్పాటు చేస్తే గ్రామపంచాయతీకి డబ్బులు ఇవ్వాలనే చట్టం ఉందా**



**కొండాపూర్ ప్రజా జ్యోతిః** మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలు గ్రామాల అభివృద్ధి పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వెంచర్లలో పూర్తి అనుమతులు ఉండి పనులు కొనసాగుతున్నప్పటికీ నేను కొత్తగా వచ్చిన సర్పంచ్ ని మా గ్రామ అభివృద్ధికి డబ్బులు ఇవ్వకుండా వెంచర్ పనులకు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. **వెంచర్లు ఏర్పాటు చేస్తే పంచాయతీ డబ్బులు ఇవ్వాలనే చట్టం ఉందాః** వెంచర్లు ఏర్పాటు చేసే యజమానులు అనుమతులు తీసుకొని వెంచర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీకి వెంచర్లలో 10 శాతం పార్కు కొరకై తప్పకుండ కేటాయించవలసి ఉంటుంది. గ్రామపంచాయతీ, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ అధికారుల అనుమతులు తీసుకొని వెంచర్ పనులు చేసుకోవలసి ఉంటుంది. వెంచర్ యజమానులు అనుమతులు లేకుండా పనులు కొనసాగిస్తే వివిధ శాఖ అధికారులు నోటీసులు జారీ చేసి పనులు నిలిపివేసి చట్ట ప్రకారం చేయవలసిన పనులు అధికారులు చేస్తారు. అన్ని అనుమతులు ఉండి వెంచర్ యజమానులను ఇబ్బంది పెడుతున్న వివిధ గ్రామాల నూతన పంచాయతీ పాలకవర్గలపై సంబంధిత మండల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని వెంచర్ యజమానులు కోరుతున్నారు. **వెంచర్లకు నోటీసులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను ఇబ్బంది పెడుతున్న సర్పంచులు. కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్.**



# తూప్రాన్‌లో గ్యాస్ ఏజెన్సీపై తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ..






**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 12ః** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని వజ్ర ఏజెన్సీస్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో ఈరోజు తహసిల్దార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో వాణిజ్య మరియు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు స్టాక్‌లో లేనట్లు గుర్తించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఒకటి రెండు రోజుల్లో గ్యాస్ సిలిండర్ల స్టాక్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏజెన్సీ యాజమాన్యాన్ని కఠినంగా హెచ్చరిస్తూ బ్లాక్ మార్కెటింగ్ ద్వారా గ్యాస్ సిలిండర్లు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తూప్రాన్ మండల ప్రజలకు రెండు రోజులలోపు సిలిండర్ల స్టాక్ అందుబాటులోకి వస్తుందని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

# పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్**




**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మార్చ్ 12 :** విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఏకాగ్రతతో చదివి సమయపాలన పాటిస్తూ ఉపాధ్యాయుల సూచనలను అనుసరిస్తూ ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల మంచి మార్కులు పొందవచ్చు అని కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ అన్నారు. సర్పంచ్ సహకారంతో స్థానిక చైతన్య యూత్ ఆధ్వర్యంలో గురువారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ తోపాటు పెన్నులు ,స్కెచ్ లు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు తొలి మెట్టులాంటిదని ప్రతి ఒక్క విద్యార్థిఎలాంటిఒత్తిడికిగురికాకుండాధైర్యంగాపరీక్షలురాసిఉత్తమఫలితాలుసాధించాలన్నారు. సమయానికంటే ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలనిసూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న వదన పాఠశాలకు, పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తున్న యువజన సంఘ సభ్యులను అభినందించారు. ఇలాంటి సహకారం ఎల్లప్పుడూ ఉండాలి కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,చైతన్య యూత్ సభ్యులు వెంకట్ గౌడ్,మహిపాల్,కిరణ్ రెడ్డి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేళ విద్యార్థులకు అండ!

**- పరీక్ష సామగ్రి పంపిణీ.. శివకుమార్**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** అనవసరమైన ఖర్చులు, బ్యానర్లు వంటి



ఆర్భాటాలు లేకుండా పుట్టినరోజును పురస్కరించుకుని విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని పలువురు కొనియాడారు. మండల పరిధిలోని నాగులపల్లి గ్రామ సర్పంచ్ సుమతి (భర్త) శివకుమార్ జన్మదిన వేడుకలను గురువారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే సామగ్రిని పంపిణీ చేశారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ధైర్యం కల్పిస్తూ.. వారికి అవసరమైన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లతో పాటు పండ్లను అందజేశారు. చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఫయాజ్, స్వరూప, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం అరుణ, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొని శివకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి యజ్ఞ పూజ కు ఖేడ్ ఎమ్మెల్యే కి ఆహ్వానించిన

**బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి**

**నారాయణఖేడ్ మర్చి 12 (ప్రజా జ్యోతి):** 26వ విశ్వ మానవ ధర్మ



ఆధ్యాత్మిక సభ శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి యజ్ఞ పూజ కార్యక్రమనికి పాల్గొనవలసిందిగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నీ ఆహ్వానించిన బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి, ఈ కార్యక్రమానికి సూర్య సింహనాదేశ్వర శ్రీ శ్రీ శ్రీ 1008 జగద్గురు మహారాజు వారితోపాటు వినోద్ పాటిల్ మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు,కాశీనాథ్ పాటిల్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారని తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై వేం నరేందర్ రెడ్డికి ఎస్‌జిటియు వినతి?

**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 12:**



ఎస్‌జిటియు తెలంగాణ ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనందుకు, కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు ఉద్యోగుల పలు కీలక సమస్యలను పరిష్కరించాలని, వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వి లచ్చి రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కే మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకటేశం పాల్గొన్నారు. వారి వినతికి స్పందించిన వేం నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. **ఉపాధ్యాయ సంఘం ఉంచిన ప్రధాన డిమాండ్లు:** 1 సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి-2003 నోటిఫికేషన్‌కు ముందు అర్హులైన వారికి ఓ పి ఎస్ వర్తింపజేయాలి. 2. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. 3. రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పదవీ విరమణ బెనిఫిట్స్‌ను త్వరితగతిన చెల్లించాలి. 4. పెండింగ్ డీఏలను ప్రకటించాలి మరియు పీఆర్సీ నివేదికను తెప్పించి పీఆర్సీ అమలు చేయాలి. 5. భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల ఉన్నతీకరణలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు అవకాశం కల్పించేలా ఉత్తర్వులు సవరించాలి. 6. గ్రామపంచాయతీ పరిధిలో నర్సరీ నుంచి 5వ తరగతి వరకు ఒక్కో తరగతికి ఒక టీచర్, హెడ్మాస్టర్‌తో ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలి. 7. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి. 8. నూతన హెల్త్ స్కీమ్‌పై అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఎస్‌జిటియు నేతలు కోరారు.

# ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేయాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) మార్చి 12 :** ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు, సర్పంచులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నోడల్ అధికారి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి , తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ హే.. తో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ పట్టణ ,గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక బృహత్కర కార్యక్రమం ఇది అని అన్నారు. గ్రామ సర్పంచులు గ్రామం నాది అనే స్వభావాన్ని కలిగి ఉండాలన్నారు. 99 రోజుల్లో అనేక కార్యక్రమాల చేపడుతునట్లు చెప్పారు. సుభిక్షమైన పట్టణ ,పల్లెల కోసం నిరంతరం కృషి చేయాలన్నారు.



శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల అభివృద్ధి , ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం నిరతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, జీరో విద్యుత్,సన్నబియ్యం,మెడికల్ కాలేజీ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం లాంటి అనేక పథకాలు చేపట్టామన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను తీర్చి, పథకాలు ముందుకు తీసుకెళ్లాలన్నారు.



జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. శాంతి భద్రతను కాపాడాలని,రోడ్డు ప్రమాదాల వల్ల రోజు రోజుకు మరణాల సంఖ్య పెరుగుతుందని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి,డ్రగ్స్,సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

నోడల్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టణ,గ్రామీణ ప్రజా ప్రతినిధుల పదవి చిన్నదైన బాధ్యత పెద్దదన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా అవసరాలను తీర్చాలన్నారు.



అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..పట్టణ,గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజల సమస్యలను గుర్తించి, పరిష్కారం చూపించాలన్నారు . అంతకు ముందు సమాచార పౌర సంబంధాల శాఖ మెదక్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల ఫోటోల ఎగ్జిబిషన్ ను అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల,పట్టణాల అభివృద్దే దేశ అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి)**

గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధిని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెండవ సెషన్ లో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు , సర్పంచులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధిని, వాటి అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు నిరంతరం పని చేయాలన్నారు.



జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ.. గ్రామాలు పచ్చదరంగా మారాలన్నారు. మొక్కల పెంపకం ,ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు.

వైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలను సమన్వయం చేసుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.





డి సి హెచ్ శివ దయాల్ మాట్లాడుతూ.. ప్రజల ందరికీ అంటు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహారం లోపం గుర్తించి, పౌష్టికార లోపాన్ని శాశ్వతంగా తొలగించాలన్నారు. వివిధ పోషకాహారాలు ఉన్న ఆహారాన్ని ప్రజలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిరంతరం ఫాగింగ్ చేయాలని, మురుగు కాలువల శుభ్రత చేపట్టాలన్నారు.

వర్షాకాలానికి ముందస్తు చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.

డిఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలందరికీ పెన్షన్లు ,ఉపాధి హామీ, మహిళల సంరక్షణ, స్వయం సహాయక బృందాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు.



జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. పాఠ్యపుస్తకాల పంపిణీ, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, తరగతులు నిర్వహణను సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

